తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
మంగళవారం
1 జూలై 2025
పేజీలు : 10
Follow :



## పాశామైలారం సిగాచి కెమికల్స్‌లో
# భారీ అగ్ని ప్రమాదం

- మృతి చెందిన 16 మంది కార్మికులు
- శిథిలాల కింద బయటపడుతున్న మృతదేహాలు
- రంగంలోకి ఫైర్, డిజాస్టర్ టీమ్
- కొనసాగుతున్న సహాయక చర్యలు
- సంఘటన స్థలాన్ని పరిశీలించిన
- మంత్రులు దామోదర్, వివేక్ వెంకటస్వామి
- కలెక్టర్, ఎస్పీ ఆధ్వర్యంలో సహాయక చర్యలు

మెయిన్‌లో..

**సంగారెడ్డి ప్రతినిధి/పటాన్ చెరు, జూన్ 30 (జనం సాక్షి)**
సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ మున్సిపాలిటీ పాశమైలారంలోని సిగాచి కెమికిల్స్ పరిశ్రమలో ఘోర అగ్ని ప్రమాదం జరిగింది. సోమవారం ఉదయం ఎనిమిది గంటల ప్రాంతంలో పరిశ్రమలోని రియాక్టర్ ఒక్కసారిగా భారీ శబ్దంతో పేలడంతో స్థానికులు ఉలిక్కిపడ్డారు. ఈ ప్రమాదంలో ఇప్పటికే 16మంది మృతి చెందినట్లు తెలుస్తోంది. కొంతమంది మృతదేహాలు కాలి బూడిద అయినట్టు తెలుస్తుంది. శిథిలాల కింద ఉతదేహాలు బయటపడుతున్నట్లు సమాచారం. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉంది. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం వివిధ ఆస్పత్రిలో చేర్చారు. సిబ్బంది 8 ఫైర్ ఇంజిన్లతో మంటలను అదుపు చేసే ప్రయత్నం చేస్తున్నారు. డిజాస్టర్ టీం రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపడుతోంది.

ప్రమాదం సమయంలో కార్మికులు దాదాపు 100 మీటర్ల దూరం ఎగిరిపడినట్లు తెలుస్తోంది. కంపెనీలో 63మంది పని చేస్తున్నట్టు తెలుస్తోంది. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. పేలుడు దాటికి కూలిన భవన శిథిలాకింద 15మంది వరకు చిక్కుకున్నట్టు తెలుస్తోంది. కెమికల్ ఫ్యాక్టరీ కావడం, ఘాటైన వాసన వస్తుండటంతో స్థానిక ప్రజలు ఉక్కిరిబిక్కిరి అయి ఇళ్ల నుంచి పరుగులు తీశారు.

### సంఘటన స్థలాన్ని పరిశీలించిన మంత్రులు

పాశమైలారం సిగాచి కెమికల్స్ భారీ అగ్నిప్రమాదం జరగడంతో మంత్రులు దామోదర రాజనర్సింహ, వివేక్ వెంకటస్వామి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, నీలం మధు సంఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలను పరిశీలించారు. గాయపడ్డ వారికి ప్రభుత్వం తరఫున వైద్య సేవలు అందిస్తున్నట్లు వారు తెలిపారు. ఉదయం నుంచి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఎస్పీ పారితోష్ పంకజ్ సహాయక చర్యలు దగ్గరుండి పరిశీలించారు.

# పారిశుద్ధ్య సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### ధర్నాకు దిగిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి





**కౌడిపల్లి జూన్ 30,(జనంసాక్షి)**
మెదక్ జిల్లా మండల కేంద్రమైన కౌడిపల్లిలో స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ నాయకులతో కలిసి గ్రామాలలో తలెత్తుతున్న పారిశుద్ధ సమస్యను దృష్టిలో పెట్టుకొని కౌడిపల్లి బస్టాండ్ నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు బిఆర్ఎస్ కార్యకర్తలతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి ఎంపీడీవో కార్యాలయం ఎదుట బైఠాయించి ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సారా రామగౌడ్, మహమ్మద్ నగర్ మాజీ సర్పంచ్ మహిపాల్ రెడ్డిలు మాట్లాడారు. గ్రామాలలో పేరుకుపోయిన పారిశుద్ధ్యం సక్రమంగా నిర్వహించాలని అలాగే మాజీ సర్పంచులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలి, గ్రామాలలో విద్యుత్ లైట్లు వెలిగించాలి, కెసిఆర్ ఇచ్చిన ట్రాక్టర్లలో డీజిల్ నింపి నడిపే స్థాయి కోల్పోయిన రేవంత్ రెడ్డి, ప్రభుత్వం పోయి గ్రామాలలో వెలుగులు నింపే కెసిఆర్ ప్రభుత్వం రావాలంటూ ధర్నా నిర్వహించారు. అనంతరం స్థానిక ఎంపీడీవో శ్రీనివాస్ కు మెమోరాండం సమర్పించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రామా గౌడ్, మహమ్మద్ నగర్ మాజీ సర్పంచ్ మైపాల్ రెడ్డి, మాజీ జడ్పిటిసి కవిత అమర్ సింగ్, ఎంపీపీ రాజు నాయక్, వైస్ ఎంపీపీ బొడ్ల నవీన్ గుప్తా, కౌడిపల్లి మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దుర్గా రెడ్డి, పోల నవీన్, సందీప్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## మంత్రి పొన్నంను కలిసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి బ్యూరో జూన్ 30 జనంసాక్షి**
తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌ని సోమవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రత్యేకంగా కలిశారు. వనపర్తి జిల్లా కేంద్రంలో రవాణా శాఖ (ఆర్టీఓ) నూతన కార్యాలయ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఈ సందర్భ ంగా ఆయన మంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో అందుకు సానుకూలంగా స్పందించిన ఆయన,వనపర్తి మండలం అప్పాయపల్లి గ్రామ శివారులో రూ 9.50 కోట్లతో జిల్లా రవాణా శాఖ కార్యాలయాన్ని నిర్మించేందుకు త్వరలోనే జీవో జారీ చేయనున్నట్లు మంత్రి పేర్కొన్నారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అప్పాయిపల్లి, నర్సింగయపల్లి,తాడిపత్రి, మున్ననూర్, తీర్మాలపూర్ గ్రామ ప్రజలు మంత్రి, ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రమాద బాధితుల కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు

### జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



**సంగారెడ్డి, జూన్ 30 (జనం సాక్షి) :** పటాన్ చెరువు నియోజకవర్గంలోని ఇస్నాపూర్ పాశ మైలారం పారిశ్రామికవాడలోని సిగాచి ఫార్మా పరిశ్రమలో జరిగిన అగ్ని ప్రమాద బాధితులకు రక్షణ సహాయ చర్యలు అందించడం కోసం సంగారెడ్డి కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్‌లో ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య తెలిపారు. ప్రమాద బాధితుల వివరాలు తెలుసుకోవడానికి వారికి తక్షణ సహాయ చర్యల కోసం 08455 276155 నెంబర్‌తో కూడిన కంట్రోల్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తక్షణ సహాయ చర్యల కోసం, ప్రమాద బాధితుల వివరాల కోసం ఈ నెంబరులో సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఒక ప్రకటన లో విజ్ఞప్తి చేశారు.

# నెల రోజుల పాటు పోలీసు యాక్ట్

### జిల్లా యస్పి పరితోష్ పంకజ్



**సంగారెడ్డి, జూన్ 30 (జనం సాక్షి) :** జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు (జూలై 1వ తేది నుండి 31 వరకు) జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా యస్పి పరితోష్ పంకజ్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ముందస్తు అనుమతి లేనిది ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్స్, సభలు, సమావేశాలు నిర్వహించకూడదన్నారు. శాంతి భద్రతలకు భంగం కలిగే విధంగా, ప్రజాధనానికి నష్టం కల్గించే, ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఈ విషయంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా సూచించారు.అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.



## ముఖ్యమంత్రి సహాయ నిధికి రైతు భరోసా అందజేసిన గోరంట్ల లక్ష్మీకాంతరెడ్డి

**గద్వాల నడిగడ్డ,జూన్ 30 (జనం సాక్షి) :** రైతు భరోసా పథకం ద్వారా జమైన రూ.95,400 తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి సహాయ నిధికి అందజేసిన గోరంట్ల లక్ష్మికాంతా రెడ్డిని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అభినందించారు. సోమవారం కలెక్టర్ ఐడీఓసీ సమావేశం హాల్ నందు వడ్డేపల్లి మండలం కోయిల దిన్నె గ్రామానికి చెందిన గోరంట్ల లక్ష్మికాంతా రెడ్డి రైతు, విశ్రాంత ఉపాధ్యాయులుగా, సమాజ సేవకు అంకితమై ఉన్న ఆయన, ప్రజా సంక్షేమాన్ని తన జీవిత లక్ష్యంగా మార్చుకున్నారని తెలిపా రు. రైతు భరోసా పథకం ద్వారా తన బ్యాంక్ ఖాతాలో జమ అయిన రూ.95,400 మొత్తాన్ని పూర్తి విరాళంగా సీఎం రిలీఫ్ ఫండ్‌కు అందజేయడం జరిగిందని తెలిపారు. ఆయన చేసిన విరాళం,కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా, సహృదయతకు, బాధ్యతాయుతమైన పౌరసత్వానికి ప్రతీకగా నిలిచిందని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలను తిరిగి సమాజానికి అందించాలన్న దృక్పథం ప్రతిఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు.

## టీపీసీసీ అధ్యక్షులుతో వనపర్తి ఎమ్మెల్యే ప్రత్యేక సమావేశం

**వనపర్తి బ్యూరో, జూన్ 30 (జనంసాక్షి) :** తెలంగాణ ప్రదేశ్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్‌తో వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి సోమవారం ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గంలోని రాజకీయ సమీకరణలపై ప్రత్యేకంగా చర్చించినట్లు తెలిపారు. ఆయన దృష్టిలో ఉంచిన పలు అంశాల పట్ల సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం జూలై 4వ తేదీన హైదరాబాద్‌లోని లాల్ బహదూర్ స్టేడియంలో నిర్వహించే గ్రామ అధ్యక్షుల బహిరంగ సభ సక్సెస్‌కు సంబంధించిన పలు అంశాల గురించి వారు చర్చించినట్లు ఎమ్మెల్యే చెప్పారు.



## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**కొత్తపల్లి జూన్ 30 (జనం సాక్షి) :** భూనీడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం మధ్యాహ్న భోజనాన్ని మండల వ్యవసాయ అధికారి రమేష్ పరిశీలించారు. వంటలు ఎలా ఉన్నాయని వంట నిర్వాహకులను ఆరాతీసి ఇంకా వంటలు ఏ విధంగా వండుతున్నారని, విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. తర్వాత విద్యార్థులతో పాటు భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెన్న కేశవరెడ్డి తో పాటు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరేష్ యాదవ్ పాల్గొనారు.



# మీడియా సంస్థలపై దాడి సరికాదు

**టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్**



**నాగర్ కర్నూల్ ఆర్సీ, జూన్ 30(జనంసాక్షి):** మీడియా సంస్థలపై దాడి తగదని టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని రూబీ గార్డెన్ ఫంక్షన్ హాల్లో సోమవారం డివిజన్ అధ్యక్షుడు సందు యాదగిరి అధ్యక్షతన నిర్వహించిన టీయూడబ్ల్యుజె(ఐజేయూ)నాగర్ కర్నూల్ డివిజన్ విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్ మాట్లాడారు. మహా న్యూస్ కార్యాలయంపై జరిగిన దాడి చేయడం దారుణమన్నారు. జర్నలిస్టు స్వేచ్ఛ అకాల మరణం తీరానిలోటు అన్నారు. ఆమె మృతి పట్ల మౌనం పాటించి జర్నలిస్టులు సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా కన్వీనర్ సుదర్శన్ రెడ్డి, కో-కన్వీనర్ ఎం.రాములు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కంచర్ల శ్యాంసుందర్, సీనియర్ నాయకులు విజయ్ కుమార్, కందికొండ మోహన్, పి.వెంకటస్వామి, మాధవరెడ్డి, కిషోర్, పంగిడి చెర్వు వెంకటస్వామి, అవుట వెంకటస్వామి, సీనియర్ జర్నలిస్టులు ప్రహ్లాద్, వెంకటేష్, నాగర్ కర్నూల్ డివిజన్ కార్యదర్శి గుంటి సాయిలు సాగర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ మొహమ్మద్ దర్వేష్, కోశాధికారి అల్లం పల్లి రమేష్, నజీర్ అహ్మద్, ముబీన్ అహ్మద్ ఖాన్ పాల్గొన్నారు.



**మహా న్యూస్‌పై దాడి హేయమైన చర్య**

**- టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు యాదగిరి**

**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 30 (జనం సాక్షి)**

మీడియాపై దాడులు హేయమైన చర్య అని, మీడియా గొంతు నొక్కాలని చూస్తే సహించేది లేదని టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు బండారు యాదగిరి అన్నారు. హైదరాబాదులోని మహా న్యూస్ కార్యాల యంపై దుండగుల దాడిని ఖండిస్తూ సంగారెడ్డి జిల్లా జర్నలిస్టులు సోమ వారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ కు వినతి పత్రం సమర్పిం చారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ హైదరాబాదులోని మహా న్యూస్ కార్యాలయంపై దుండగులు దాడి చేయడం పిరికిపంద చర్య అన్నారు. మీడియా గొంతు నొక్కాలని చూస్తే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు.



పార్టీలు ఏవైనాప్పటికీ, వ్యక్తులు ఎవరైనప్పటికీ మీడియాపై దాడులు సరికాదని అన్నారు. దాడులు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు ప్రసాద్, రాష్ట్ర హౌసింగ్ సభ్యుడు అన్వర్, ఎలక్ట్రానిక్ మీడియా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆసిఫ్, ఉపాధ్యక్షుడు సిద్ధిఖ్, జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లేశం, ఫోటో జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు ఆరిఫ్, ఇతర నాయకులు శ్రీనివాస్, విల్సన్, ప్రభు, పాండు,సంతోష్, వీరేష్ , శివ, రాజు తదితరులు పాల్గొన్నారు.



## యాదవ కుల గ్రామ కమిటీ ఎన్నిక

**కొత్తపల్లి జూన్ 30 (జనం సాక్షి)**

కొత్తపల్లి మండలంలో దుప్పటి గట్టు గ్రామంలో యాదవ కుల పోరాట సమితి సంఘం కమిటీ మండల అధ్యక్షుడు ఆంజనేయులు ఆధ్వర్యంలో మీటింగ్ ఏర్పాటు చేశారు. సంగం సభ్యులతో నారాయణపేట జిల్లా అధ్యక్షులు గుర్రం హనుమంతు యాదవ్ సంగం సభ్యులతో మాట్లాడుతూ కోడంగల్లో యాదవ కురుమ ఓట్లు 60 వేలపై చిలుకుగా ఉన్నాయని, అన్ని రాజకీయ పార్టీలు ఎలక్షన్ ముందు మీ సమస్యలు తీరుస్తాం, పదవులు ఇస్తామని చెప్పి ఎలక్షన్ అయిన తర్వాత పట్టించుకునే నాథుడే లేడు ఇప్పటినుండి మనం మారుద్దాం వచ్చే ఎన్నికల్లో బీసీలను కలుపుకొని సర్పంచులు గాని, ఎంపిటిసి గాని, జెపిటిసిలు గాని, ఇండిపెండెంట్గా బీసీలు ఎవరైతే పోటీ చేస్తారో గెలిపిద్దామన్నారు. తర్వాత గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షులు కేశవులు, ఉపాధ్యక్షులు జి లింగప్ప, కార్యదర్శి మల్లేష్లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా యూత్ అధ్యక్షులు అల్లపురం అమృత్యాదవ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గంటల రమేష్ యాదవ్, సోషల్ మీడియా అధ్యక్షులు నవీన్ యాదవ్, గ్రామ ఎక్స్ సర్పంచ్ కేశవులు, శ్రీను, దస్తప్ప, ఆ గ్రామంలో యాదవులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలు అమలు చేయాలి : సిపిఐ



**మద్దూరు జూన్ 30 (జనం సాక్షి)**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను తక్షణమే నెరవేర్చాలని సిపిఐ ఉమ్మడి జిల్లా నేత పి. సురేష్ డిమాండ్ చేశారు. సోమవారం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మండల ఆరవ మహాసభలు పల్లెర్ల గ్రామంలో హనుమంతు అధ్యక్షతన ఘనంగా ప్రారంభమయ్యాయి. ముందుగా సిపిఐ అరుణపతాకాన్ని చెన్నయ్య ఆవిష్కరించారు. ప్రజానాట్యమండలి కళాకారులు విప్లవ చైతన్య గేయాలు ఆలపించారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా హాజరైన సిపిఐ ఉమ్మడి జిల్లా నేత పి.సురేష్ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం మతం పేరుతో ప్రజల మధ్య వైరుధ్యాలు సృష్టిస్తూ రాజకీయ లబ్ధి పొందేందుకు కుట్రలు పన్నుతుందని ధ్వజమెత్తారు. భారత రాజ్యాంగ మూల సూత్రాలకు విరుద్ధంగా పాలన వ్యవస్థను విధ్వంసం చేస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థకు గుడ్డలు పెట్టు లాంటి విధానాల అనుసరిస్తుందని మండపడ్డారు. ప్రజల తిండి, బట్ట, కట్టుబాట్లపై ఆంక్షలు విధిస్తూ ప్రశ్నించే గొంతుకలపై ఉక్కు పాదం మోపుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

నల్లధనం వెలికి తీసి ప్రజల ఖాతాలో రూ.15 లక్షల జమ చేస్తామని వేట రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్థిక నేరస్తులకు వత్తాసు పలుకుతూ దేశ సంపదను కారు చౌకగా కార్పొరేట్లు బహుళ జాతి గుప్త పెట్టుబడిదారులకు దోచిపెడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు తక్షణమే నెరవేర్చాలని లేకపోతే ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లే ప్రమాదం దాపురిస్తుందని అన్నారు. సిపిఐ బలోపేతానికి పార్టీ కార్య కర్తలు సానుభూతిపరులు శ్రేయోభిలాషులు కృషి చేయాలని అన్నారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ సంతోష్, సిపిఐ నాయకులు డి. చెన్నయ్య,హనుమంతు, వెంకటేష్, వెం కట్ రెడ్డి,వెంకటయ్య,గణేష్, నరసింహులు, ఆర్.కాశప్ప, అమృతయ్య, చంద్రప్ప, చెన్నప్ప, అమృతమ్మ, అంజమ్మ, అనంతమ్మ, వరలక్ష్మి, కవిత, రాణి, పెంటమ్మ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

## చేర్యాలలో తెలంగాణ ఉద్యమకారుల శాంతియుత దీక్ష



**చేర్యాల జూన్ 30 (జనంసాక్షి) :** తెలంగాణ ఉద్యమ కారులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త పిలుపుమేరకు సోమవారం చేర్యాల మండల కేంద్రంలోని అంగడి బజార్ వద్ద శాంతియుత దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 10సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ ఉద్యమకారులను ఏనాడు పట్టించుకోలేదని వాపోయారు. కేసీఆర్ నియంత అరాచక పాలనకు చరమగీతం పాడి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని తీసుకురావడంలో తెలంగాణ ఉద్యమకారులు కీలకపాత్ర పోషించారని గుర్తు చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక మంది పోరాటం చేసి అక్రమ కేసులు జైలు నిర్బంధాలు సైతం లెక్క చేయకుండా పోరాడి ఉద్యమంలో తీవ్రంగా నష్టపోయి కేసుల పాలై పేదరికంలో మగ్గుతున్న ఉద్యమ కారులను గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వం 2023 అసెంబ్లీ ఎన్నికల్లో మేనిఫెస్టోలో పెట్టిన విదంగా ఉద్యమకారులకు 250గజాల ఇంటి స్థలం, ఇంటి నిర్మాణం కోసం 10లక్షల రూపాయలు, నెలకు 25వేల పింఛన్ అమలు చేయాలని, ప్రతీ ఉద్యమ కారునికి ఉచిత వైద్యం, బస్ పాస్, గుర్తింపు కార్డులు మంజూరు చేయడంతో పాటు ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఉద్యమకారులను అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు. దీక్షలను విశ్రాంత ఉపాధ్యాయులు, పరిరక్షణ కమిటీ కన్వీనర్ పందిళ్ళ నర్సయ్య నిమ్మరసం ఇచ్చి విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమకారులు అంబటి నర్సయ్య గౌడ్, ఆడెపు వెంకయ్య, అంబటి అంజయ్య గౌడ్, అందె అశోక్, బండోజు భాస్కర్, ఎండీ. జహురద్దీన్, పుర్మ సంజీవరెడ్డి, మంగోలు చంటి, మంచాల కొండయ్య, తదితరులు కూర్చున్నారు. వీరికి సంఘీభావం తెలిపిన వారిలో వివిధ పార్టీలు, సంఘాల నాయకులు డాక్టర్ రామగల్ల పరమేశ్వర్, ముస్త్యాల బాల నరసయ్య, మాజీ ఎంపీపీ మెడిశెట్టి శ్రీధర్, అందే బీరయ్య, అంకుగారి శశిధర్ రెడ్డి, అంకుగారి శ్రీధర్ రెడ్డి, ఈరి భూమయ్య, నంగి కనకయ్య, గణపురం యాదయ్య, పోతుగంటి ప్రసాద్, సనాది భాస్కర్, ఆలేటి యాదగిరి, కర్రె నర్సింహులు, అల్లం శ్రీనివాస్, కొట్టే చంద్రమౌళి, గద్దల మహేందర్, బుట్టి సత్యనారాయణ, పొన్నబోయిన మమత, వానరాసి నరసింహులు తదితరులు సంఘీభావం తెలిపారు.

## నారుమాళ్లపై మెలుకువలు పాటించాలి : ఏడీఏ



**శివ్వంపేట జూన్ 30 జనంసాక్షి:** నారుమల్లపై రైతులందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నర్సాపూర్ ఇన్చార్జ్ ఏడీఏ గంగామల్లు పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రమైన శివ్వంపేట లోని రైతు వేదిక లో రైతులకు వానకాలం పంటలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఏడీఏ మాట్లాడుతూ వర్షాకాలంలో నారు మాడిలో తీసుకోవలసి మెళుకువల గురించి పంటల యాజమాన్యంపై అవగాహన కల్పించారు. రైతులకు తమ వివరాలను, వ్యవసాయ విస్తరణ అధికారులకు అందించి ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏవో లావణ్య, ఏఈఓలు వినీత, భవాని, మౌనిక రైతులు పాల్గొన్నారు.

## అంబ భవాని మాతకు ప్రత్యేక పూజలు



**జడ్చర్ల, జూన్ 30 (జనం సాక్షి):** మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేట శ్రీ అంబ భవాని దేవాలయంలో ఆషాడ మాసం 5వ రోజు స్కంద పంచమి పురస్కరించుకొని సోమవారం శ్రీ అంబ భవాని మాతకు మహిళలు వడిబియ్యం, గోరింటాకు, పంచామృత నైవేద్యాలు సమర్పించి పారాయణలతో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు ప్రత్యేక భక్తి గీతాలను ఆలపించి అమ్మవారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమంలో గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ విద్యార్థులకు ప్రభుత్వం ప్రాధాన్యత



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):** మైనారిటీ విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వంప్రాధాన్యతనిస్తున్నదని జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ ఎం.ఎ. రషీద్ అన్నా రు. సోమవారం నారాయణ పేట పట్టణంలోని మైనార్టీ జూనియర్ కళాశాలలో జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ ఎం. ఎ.రషీద్ విద్యార్థులకు రెగ్యులర్ యూనిఫామ్ పంపిణీ చేయడం జరిగింది. విద్యార్థులకు ప్రభుత్వం కల్పించిన వసతులను సద్వినియోగం చేసుకుంటూ చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని డిఎండబ్ల్యూఓ చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఏ జగదీశ్వర్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తడి, పొడి చెత్త సేకరణపై అవగాహన



**మద్దూరు జూన్ 30 (జనం సాక్షి) :** మద్దూరు మున్సిపాలిటీలో 100 రోజుల ప్రణాళికలో భాగంగా సోమవారం ఎస్సీ కాలనీలోని ఇంటింటి చెత్త సేకరణలో తడి చెత్త ,పొడి చెత్త పై మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ అవగాహన కల్పించారు. ఏఎంసీ చైర్మన్ ముద్ది బీములు, ప్రజా ప్రతినిధులు అందరూ పాల్గొన్నారు.

## సమగ్ర సమాచారంతో హాజరవ్వాలి : కలెక్టర్



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):** అధికారులు సమగ్ర నివేదికలతో మంగళవారం జరిగే వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు జరిగే రాష్ట్ర ముఖ్య కార్యదర్శి రామకృ ష్ణారావు వీడియో కాన్ఫరెన్స్కు ఏసి(ఆర్), డి.డబ్ల్యుఓ, డిఈఓ, డిఎంహెచ్ఓ, సిపిఓ, ఈఈ పి ఆర్, డీఎంసీఎస్, డిసిఎస్ఓ అధికారులు అన్ని నివేదికలను సిద్ధం చేసుకుని హాజరు కావాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ ట్రైని కలెక్టర్ ప్రణయ్ కుమార్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## హక్కులకు భంగం కలిగితే చర్యలు

**- చేర్యాల సబ్ ఇన్స్పెక్టర్ నీరేష్ - చుంచనకోట గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం**

**చేర్యాల జూన్ 30 (జనంసాక్షి) :** భారత రాజ్యాంగం కల్పించిన హక్కులకు భంగం కలిగితే చర్యలు ఉంటాయని చేర్యాల సబ్ ఇన్స్పెక్టర్ నీరేష్ తెలిపారు. సోమవారం చేర్యాల మండలంలోని చుంచనకోట గ్రామంలో చేర్యాల ఎస్సై నిరేష్ ఆధ్వర్యంలో ఘనంగా పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై నిరేష్ మాట్లాడుతూ.. ఈ దేశంలో పుట్టిన ప్రతి పౌరుడికి సమాన హక్కులు ఉంటాయని, ఇది భారత రాజ్యాంగం మనకు కల్పించిన గొప్ప వరం అని, ప్రతి వ్యక్తి తన హక్కుల విలువ తెలుసుకొని నడుచుకో వాలని, ఎలాంటి అసమానతలు లేకుండా ప్రతి ఒక్కరు కుల, మతం, లింగం, వర్ణ భేదం వివక్ష, అంటరానితనం రూపుమాపి కలిసి మెలిసి శాంతియుతంగా ఉండాలని తెలిపారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులకు ఎలాంటి భంగం కలిగినా చట్టపరమైన చర్యలుంటాయన్నారు. భంగం కలిగించినవారు ఎవరైనా సరే శిక్షార్హులవుతారన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులతో పాటు గ్రామ ప్రజలు, నాయకులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మంత్రి సహకారంతో నీటి సమస్య పరిష్కారం


**- మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి**



**సంగారెడ్డి, జూన్ 30 (జనం సాక్షి) :** వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సహకారంతో నీటి సమస్య పరిష్కరించామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. సోమవారం సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని చిన్న చెల్మెడ గ్రామంలోని కుమ్మరి గడ్డ సమీపంలో బోర్ వేయించారు. ఈ సందర్భంగా రాయికోడు మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, ఆందోల్ ఎమ్మెల్యే దామోదర రాజనర్సింహ సహాయ సహకారాలతో మునిపల్లి మండలంలో నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇందులో భాగంగా చిన్న చల్మెడ గ్రామంలో బోరు వేయించడం జరిగిందని బోరులో పుష్కలంగా నీళ్లు రావడం జరిగిందన్నారు. మంత్రి చొరవతో ఆందోల్ నియోజకవర్గంలో కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. గోపులారం మాజీ ఎంపీటీసీ బుర్కల పాండు, కాంగ్రెస్ నాయకులు రుద్ర కృష్ణ, తక్కడపల్లి సంగమేశ్వర్, మాజీ సర్పంచ్ లు కోవూరి పరమేశ్వర్, గాజుల బాలకిష్టయ్య , గ్రామశాఖ అధ్యక్షులు కమ్మరి నర్సిములు, మైనార్టీ అద్యక్షులు ఎండీ జావిద్, యువజన అద్యక్షులు శ్రీధర్, ఎండీ ఖదీర్, గడికాన అఖిల్, బొబ్బిలి చిన్న సంగమేష్, కమ్మరి పాండు, కమ్మరి బసవరాజ్, గొల్ల సిద్దన్న, అయ్యల సంగయ్య స్వామి, గాండ్ల గురుదాస్, వీరేశం, మల్లికార్జున్ పాల్గొన్నారు.

## నల్ల పోచమ్మ దేవస్థాన అభివృద్ధి కృషిచేసిన కొమ్మూరిని సన్మానించిన పూజారులు

**చేర్యాల జూన్ 30 (జనంసాక్షి) :** నల్ల పోచమ్మ దేవస్థానం అభివృద్ధి కొరకు కృషిచేసిన కొమ్మూరిని హైదరాబాదులోని కొమ్మూరి ప్రతాప్ రెడ్డి నివాసంలో నాగపురి గ్రామ కుమ్మర సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం నల్ల పోచమ్మ దేవస్థానానికి రూ.31 లక్షలు దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖతో దేవస్థానం అభివృద్ధి కొరకు విడుల చేపించి కృషిచేసినందుకు డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డిని సోమవారం నల్ల పోచమ్మ ఘనంగా పూజారులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మండల పార్టీ అధ్యక్షులు కొమ్మురవి, మాజీ సర్పంచ్ నాగపూరి చిరుమల్ల నర్సింలు, కుమ్మరి కుల సంఘ నాయకులు సత్తయ్య, ఉప్పలయ్య, నరసయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# ఎమ్మెల్యే సహకారంతో పలు గ్రామాలను అభివృద్ధి

**- సింగిల్ విండో డైరెక్టర్ - మట్ట వెంకటయ్య గౌడ్**

**వెల్దండ జూన్ 30 (జనంసాక్షి) :** కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో గ్రామాలను అన్ని విధాల అభివృద్ధి పరుస్తామని వెల్దండ సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ అన్నారు. సోమవారం వెల్దండ మండలం చొక్కనపల్లి గ్రామంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో 12 విద్యుత్ స్తంభాలను మంజూరు చేయించినట్లు ఆయన తెలిపారు. స్తంభాలను గ్రామాల్లో ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, సాయి రెడ్డి, రషీద్, తిరుపతి రెడ్డి, ఎర్ర శీను, కిష్టాల్,మారేపల్లి శ్రీను, జంగయ్య, సుమంత్ తదితరులు ఉన్నారు.

# 108 సిబ్బంది వేతనాల గోస




**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి)**

తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య శాఖలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర 108 అంబులెన్స్ సర్వీస్ పథకం ఈఎంఆర్ అనే సంస్థ ఆధ్వర్యంలో నడుస్తుంది అత్యవసర సమయంలో ఏ ఆపద వచ్చిన ఆపద్బాంధవును లాగా సేవ చేసే 108ఉద్యోగులకు, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత రెండు నెలల( జూన్, జూలై ) నుంచి ప్రభుత్వం నుంచి నిధులు విడుదల కాకపోవటంతో, ఉద్యోగుల యొక్క కుటుంబాలు పోషించడానికి భారంగా మారిందని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తొందర్లోనే ప్రభుత్వ అధికారు లు స్పందించి వెంటనే జీతాలు రిలీజ్ చేయాలని ముఖ్యమంత్రికి, ఆరోగ్య శాఖ మంత్రికి వేడుకుంటున్నారు.

# సమ్మెను విజయవంతం చేయండి : సిఐటియు

**కృష్ణ, జూన్ 30 (జనం సాక్షి):**

కార్మిక,కర్షక సమస్యల సాధన కోసం ఈ నెల 9న నిర్వహించే సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పుంజనూర్ ఆంజనేయులు కోరారు. శతాబ్ది కాలం నుంచి కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను సవరించి, కొన్నింటిని రద్దుచేసి యజమానులు అనుకూలంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్డిఎ ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడ్‌ను రద్దు చేయాలని కోరుతూ జూలై 9న జరిగే సమ్మెలో అంగన్వాడి ఉద్యోగులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. సోమవారం కృష్ణ మండల కేంద్రంలో కృష్ణ మండల అంగన్వాడీ సూపర్వైజర్ అరుణకు సమ్మె నోటీసు ఇచ్చారు. ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలకు పొడిగించడం, సంఘం పెట్టుకొని సంఘటితంగా పోరాడే రాజ్యాంగపు హక్కును కాదనడం తదితర అనేక కార్మిక వర్గానికి నష్టం కలిగించే నాలుగు కార్మిక కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జూలై 9న జరిగే దేశవ్యాప్త కార్మిక కర్షక జాతీయ సమ్మెలో పాల్గొనాలని కోరారు. ప్రభుత్వాల విధానాల వల్ల కార్మికులకు రైతులకు ప్రజలకు నష్టం కలిగిస్తే ఉద్యమించడమే మార్గం తప్ప మరొకటి లేదని తెలిపారు. లక్షల కోట్ల రూపాయలు బడా పెట్టుబడి దారులకు పారిశ్రామికవేత్తలకు రునమాఫీలు ప్రకటిస్తున్న అంగన్వాడి ఉద్యోగులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. పిఎఫ్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత ఒంటి సదుపా యాలు కార్మిక కర్షక సమ్మెతోనైనా ప్రభుత్వాలు దిగివచ్చి కార్మికులను కట్టు బానిసత్వంలోకి నెట్టే నాలుగు కార్మిక కోడ్లను వెంటనే రద్దు చేయాలని కార్మిక హక్కులను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకురాలు మల్లమ్మ, లీలావతి, దౌలత్బీ, కమల, మంజుల, జయంతి, విజయ లక్ష్మి, అనిత, చంద్రకళ, జయ ,సుమిత్ర కవిత తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా జగన్నాథ రథయాత్ర

**భజన,నృత్యాలతో పులకించిన భక్తులు - భక్తిభావంతో మెలగాలి : ఎమ్మెల్యే చిట్టెం**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**

నారాయణపేట జిల్లా కేంద్రంలో సోమవారం జగన్నాథ రథయాత్ర అంగరంగ వైభవంగా జరిగింది. బాలాజీ మందిరం నుంచి సత్యనారాయణ స్వామి దేవాలయం వరకు రథయాత్ర కొనసాగింది. నారాయణపేట జిల్లా కేంద్రంలో మొట్టమొదటి సారిగా పూరి జగన్నాథ రథయాత్ర ను కన్నుల పండుగగా నిర్వహించారు. సరాఫ్ బజార్ బాలాజీ మందిరం నుంచి మెయిన్ చౌక్ మీదుగా సత్యనారాయణ చౌరస్తా వరకు నిర్వహించారు. రథయాత్రలో భాగంగా భక్తులు హరే రామ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే అంటూ నామస్మరణతో భజన సంకీర్తనలతో రథయాత్రను నిర్వహించారు. మహిళలు భక్తి పాటలతో ఆడి పాడారు. పలు ధార్మిక సంస్థల సభ్యులు హాజరై రథయాత్రలో భాగంగా స్వయంగా తాడుతో రథాన్ని లాగారు. నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్నికా రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తిభావం పెంపొందించుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో విఎచ్ పి,భజరంగ్ దళ్, మార్వాడి మంచ్, ఎస్ఎస్‌కే సమాజ్ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పోక్సో కేసు నిందితుడు ఆత్మహత్యాయత్నం

**- గడ్డి మందు తాగిన యువకుడు**



**శివ్వంపేట జూన్ 30 జనంసాక్షి :** పోక్సో కేసులో తనకు ఉరిశిక్ష పడుతుందేమో అనే భయంతో ఓ యువకుడు సెల్ఫీ వీడియో తీసుకుంటూ, ఆత్మహత్య యత్నానికి పాల్పడిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని శభాష్ పల్లి గ్రామానికి చెందిన పానగారి సుధాకర్ గత రెండు సంవత్సరాల క్రితం మైనర్ బాలికపై అత్యాచార ప్రయత్నం చేయడంతో అతడిపై పోక్సో కేసు నమోదు అయ్యింది. జైలుకు కూడా వెళ్లి వచ్చాడు. అనంతరం కేసు ట్రయల్ కు రావడంతో అందులో తనకు ఉరి శిక్ష పడుతుందేమోనని ప్రాణ భయంతో సోమవారం నర్సాపూర్ శివారులో నిందితుడు సెల్ఫీ వీడియో తీస్తూ గడ్డి మందు తాగాడు. ఆ వీడియోను తన అన్నతో పాటు తన స్నేహితులకు షేర్ చేయడంతో వారు వెంటనే అక్కడికి చేరుకొని అతడిని సంగారెడ్డి ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు. ఈ కేసుపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

**నేను తప్పు చేయలేదు**

సెల్ఫీ వీడియో తీస్తూ గడ్డి మందు తాగిన యువకుడు నేను ఏ తప్పు చేయలేదని, పిల్లలను తలుచుకుంటే చాల దుఃఖం వస్తుందని, చనిపోయే ముందు కూడా నేను నిజమే చెబుతున్నాను. నిజంగా నేను ఏ తప్పు చేయలేదని, తనకు చనిపోవాలని లేదని, అందరూ నన్ను క్షమించాలనే సంభాషణతో గడ్డి మందు తాగి ఆత్మహత్య ప్రయత్నానికి ఒడిగాట్టాడు.

# పని చేయని అధికారులపై చర్యలు

**ఎమ్మెల్యే డా. చిట్టెం. పర్ణిక రెడ్డి - మున్సిపల్ అధికారులతో సమీక్షా**

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**



నారాయణపేట మున్సిపల్ అధికారులు పనితీరుపై ఎమ్మెల్యే డాక్టర్.చిట్టెం. పర్ణిక రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారులకు అనుకూలంగా పని చేస్తున్నా, కొందరు అధికారులు పనులు చేయడం లేదని పనితీరు మార్చుకోవాలని లేకుంటే వారిపై కఠిన చర్యలు తప్పవని అధికారులకు హెచ్చరించారు. సోమవారం నారాయణ పేటలోని ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సి పాలిటీ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశానికి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులను సైతం ఎమ్మెల్యే ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్.చిట్టెం.పర్ణిక రెడ్డి అధికారుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణ ఘోరంగా ఉందని,ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నా100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో సరిగ్గా నిర్వహించడం లేదన్న విషయం తన దృష్టిలోకి వచ్చిందని, 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వార్డుల్లో ఫాగింగ్ చేయాలని, వీధి లైట్లు అమర్చి ప్రజలకు ఇబ్బందులు కల్గకుండా కార్యక్రమం పకడ్బందీగా అమలు చేయాలని కమిషనర్‌కు ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ త్వరగా చేయాలని,లబ్ధిదారులకు అవగాహన కల్పించి వారిలో ఉన్న అపోహలు తొలగించాలని వార్డ్ ఆఫీసర్లకు సూచించారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా ప్రత్యేక రుణం అందించేందుకు ప్రత్యేకంగా ప్రణాళికలు రూపొందించాలని మున్సిపల్ కమిషనర్‌కు ఆదేశించారు. నోటీసులు ఇచ్చి మరి నల్లబిల్లు చెల్లించాలని ప్రజలను బలవంతం చేయొద్దని ఎమ్మెల్యే అధికారులకు ఆదేశించారు.

**మున్సిపల్ కమిషనర్ పనితీరుపై... అసంతృప్తి వ్యక్తం**

మున్సిపాలిటీలో అధికారులు ఏపని చేయడం లేదని, మున్సిపల్ కమిషనర్ ఇష్టానుసారంగా,కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడుతూ,ఏ పని చేయడం లేదని, ఇందిరమ్మ కమిటీ సభ్యులకు సమాచారం ఇవ్వకుండానే వార్డుల్లో అధికారులు మార్క్ అవుట్‌లో ఇస్తున్నారని, ఎస్‌డిఎఫ్ నిధులు ద్వారా నామినేషన్ పద్ధతిలో పనులు చేయుటకు కమిషనర్ అనుమతి ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని,కొత్తగా నిర్మించుకున్న గృహాలకు నెంబర్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని,పట్టణ అధ్యక్షుడు ఎండి.సలీంతో పాటు పలువురు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. అధికార పార్టీ నాయకులను కలుపుకొని పోవాలని, తప్పనిసరిగా ఇందిరమ్మ కమిటీ సభ్యులకు సమాచారం ఇచ్చి ఇండ్ల గ్రౌండింగ్ చేయాలని అధికా రులకు ఎమ్మెల్యే ఆదేశాలు ఇచ్చారు. ఈ సమీక్షా సమావేశంలో తన దృష్టికి వచ్చిన సమస్యలు నెల రోజుల్లో అధికారులు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి శంకర్, మున్సిపల్ కమిషనర్ బోగేశ్వర్, ఇంజనీర్ మహేష్,అధికారులు శ్రీనివాస్,లక్ష్మి నర్సింహ,చెన్న కేశవులు,నాయకులు మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎండి. సలీం, నాయకులు గందే చంద్రకాంత్, హరినారాయణ భట్టాడ్, మనోహర్ గౌడ్, వకీల్ సంతోష్,సుధాకర్, మాజీ కౌన్సిలర్లు మహేష్, అమీరుద్దీన్, మల్లేష్,డా.సాయిబాబు,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**- ఆవాజ్ ఆహ్వాన కమిటీ కో ఆర్డినేటర్ నాగర్ దొడ్డి వెంకట్రాములు**



**గద్వాల నడిగడ్డ,జూన్ 30 (జనం సాక్షి)**
ఆవాజ్ రాష్ట్ర మూడవ మహాసభలు గద్వాల పట్టణంలో జులై 13,14 తేదీలలో మహాసభలు జరుగునని గద్వాల మండలము అనంతపురం గ్రామంలో కరపత్రంను విడుదల చేసినట్లు ఆవాస్ ఆహ్వాన కమిటీ కోఆర్డినేటర్ నాగార్జున అన్నారు. ఈ సందర్భంగా నాగర్ దొడ్డి వెంకట రాములు మాట్లాడుతూ ఆవాజ్ రాష్ట్రంలో మైనార్టీల పేదరికం, నిరక్షరాస్యత, నిరుద్యోగం, వెనుకబాటుతనం వంటి సమస్యలతో పాటు లౌకిక, ప్రజాస్వామ్య, పరిరక్షణ, రాజ్యాంగ హక్కుల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా విశాల ప్రాతిపదికన పనిచేస్తున్న ఏకైక సంఘం ఆవాజ్ అని వారన్నారు.

ఈ రాష్ట్ర మహాసభలు జులై 13,14, తేదీలలో గద్వాల పట్టణంలోని ప్యారడైజ్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నామని, ప్రధానంగా మన భారత దేశ రాజకీయాలు మైనార్టీల చుట్టూ తిరుగుతున్నాయనీ, వందల సంవత్సరాలుగా అన్న తమ్ముళ్లు కలిసిమెలిసి బతుకుతున్న ప్రజల మధ్య విభజన గీతలు గీస్తున్నారనీ,బిజెపి పాలిత రాష్ట్రాల్లో విద్వేష,విష బీజాలు ప్రజల మదిలో నాటుతున్నదనీ, మరోవైపు రాజ్యాంగంపై దాడి చేస్తూ దానిని సవరణ చేయాలని ఆలోచనలు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందనీ, ఈ నేపథ్యంలో మైనార్టీల వాస్తవ జీవితాలను, ఎదుర్కొంటున్న పరిస్థితులను తెలంగాణ ప్రజలకు వివరించాలనీ, మతోన్మాద శక్తులు సృష్టించిన అపోహాలు, అపార్థాలని దూరం చేయాలనీ, మైనార్టీలపై జరుగుతున్న అసత్య, విద్వేశ ప్రచారాలను ఎండగడుతూ ప్రజలలో చైతన్యం కలిగించాలనీ, లౌకికవాదాన్ని, మత సామరస్య విధానాలను ముందుకు తీసుకెళ్లాలనీ, మొదటిరోజు రాజ్యాంగ హక్కులు, లౌకికవాదం, ఎదురవుతున్న సవాళ్లు అనే అంశంపై సెమినారు నిర్వహించడం జరుగుతుందని, ఈ సెమినార్‌కి ముఖ్య అతిథులుగా మాజీ పార్లమెంటు సభ్యురాలు సుభాషిని ఆలీ, తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ మహమ్మద్ రియాజ్, రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ అన్సారీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి అబ్బాస్ తదితరులు పాల్గొంటారని, ఈ మహాసభలను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతికూర్ రెహమాన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మొహమ్మద్ రహమతుల్లా, ఆహ్వాన కమిటీ సభ్యులు రఫీ, షరీఫ్, అనంతపురం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కుర్తి రావులచెరువులో ఇరువురు ఘర్షణ



**మల్దకల్ జూన్ 30 (జనంసాక్షి) :** జోగులాంబ గద్వాల్ జిల్లా మల్దకల్ మండలం కుర్తి రావులచెరువు గ్రామంలో ఒకే పార్టీ చెందిన ఇరు వర్గాలు ఘర్షణ పడారు. సోమవారంఉదయం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి వద్దకు ఒక వర్గం చెందిన నాయకులు కేసు విషయంలో మాట్లాడడానికి వెళ్లారు.వ ంరో వర్గం చెందిన వ్యక్తి పని నిమిత్తం గ్రామపంచాయతీ కార్యదర్శి వద్దకు వచ్చారు. పాత కక్షలు మనసులో పెట్టుకొని కరుణాకర్ పై అదే గ్రామానికి చెందిన ఒక వర్గం వారు దాడి చేశారు. నక్ష బాట విషయంలో కూడా మనసులో పెట్టుకుని దాడికి పాల్ప డారని గ్రామస్తులు ఆరోపించారు. ఇరువర్గాల నాయకులు మల్దకల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు చేసుకున్నారు. మరోవర్గం వారు జిల్లా కేంద్రంలోని ఎస్పీ, డిఎస్పి కూడా ఫిర్యాదు చేశారు. సామాన్య ప్రజలకు పోలీస్ స్టేషన్లో న్యాయం జరగడం లేదని తాను వికలాంగుడు అయినప్పటికీ నాపై దాడి చేసి అంగి చింపి వేశారని బాధితుడు కరుణాకర్ తన గోడును వినిపించాడు.తనపై దాడి చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

**ఆరోగ్యశ్రీ సీఈవో ఉదయ్ కుమార్**



**గద్వాల నడిగడ్డ, జూన్ 30 (జనం సాక్షి)**
ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా అవసరమైన సదుపాయాలను ప్రభుత్వం సమకూరుస్తుందని ఆరోగ్యశ్రీ సీఈఓ పి.ఉదయ్ కుమార్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాల,ఆసుపత్రి మానిటరింగ్ కమిటీ సభ్యులు, జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్‌లతో కలిసి సందర్శించి, అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలు, వైద్య పరికరాలు, విద్యా ప్రమాణాలు తదితర అంశాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో అందుబాటులో ఉన్న అన్ని అంశాలపై పిపిటి ద్వారా విపులంగా వివరించగా, ఆరోగ్యశ్రీ సీఈఓ పి.ఉదయ్ కుమార్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్యశ్రీ సీఈఓ పి.ఉదయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని అత్యున్నత ప్రాధాన్యంగా పరిగణిస్తున్నందున, ప్రభుత్వ ఆసుపత్రుల వైద్యులు ప్రజలకు ఉత్తమమైన, విశ్వసనీయమైన వైద్య సేవలు అందించాలాన్నారు. ప్రతి విభాగం మెరుగైన పనితీరు చూపేలా అంకితభావంతో విధులను నిర్వహించాలని, జిల్లా వైద్య సంస్థలు రాష్ట్రంలో ఆదర్శంగా నిలవాలన్నారు. గతంలో నేషనల్ మెడికల్ కౌన్సిల్ మెడికల్ కళాశాలలను ఆన్‌లైన్ విధానంలో పరిశీలించి సూచనలు ఇచ్చేదిగా ఉండగా, ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మెడికల్ కౌన్సిల్ సభ్యులు ప్రత్యక్షంగా మెడికల్ కళాశాలలను సందర్శిస్తూ, వసతులు, సౌకర్యాలు, సిబ్బంది, నిర్వహణ మొదలైన అంశాలపై సమీక్ష చేస్తున్నట్లు తెలిపారు. జాతీయ మెడికల్ కౌన్సిల్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఆసుపత్రిలో అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. ఆసుపత్రి, మెడికల్ కళాశాల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఆసుపత్రిని క్రమం తప్పకుండా తనిఖీ చేస్తానని, వైద్య సేవల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని తెలిపారు. ఆరోగ్యశ్రీ పరంగా అవసరమైన సహకారం అందిస్తామని పేర్కొన్నారు. జిల్లా ఆసుపత్రిలో అందిస్తున్న ఆధునిక వైద్య సేవలపై ప్రజల్లో అవగాహన పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో నమ్మకం పెరిగేందుకు అందించే సేవలు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నాగర్ కర్నూల్ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ రమాదేవి, ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ నాగేశ్వర్, ఆసుపత్రి సూపరింటెండెంట్ ఇందిరా, టీ.ఎస్.యం.ఐ.డి.సి డి.ఈ శ్రీనివాసులు, అన్ని విభాగాల హెచ్.ఓ.డి లు, వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



## ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి

**- వ్యవసాయ సహాయ సంచాలకులు గంగ మల్లు**

**తూప్రాన్ జూన్ 30 (జనం సాక్షి):**
ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని నర్సాపూర్ ఇన్చార్జి వ్యవసాయ సహాయ సంచాలకులు గంగ మల్లు తెలిపారు. రైతు వేదికలో వానాకాలం పంటపై రైతులకు అవగాహన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. రైతులు ధాన్యం విత్తనాలు తీసుకున్న దుకాణా దారం నుండి తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని పంట పూర్తయ్య వరకు రసీదును తమ దగ్గర ఉంచుకోవాలని అన్నారు. ఏ కారణం చేతనైనా పంట ములవకుండా విత్తనాలు రాకుండా ఈ విధంగా నష్టం జరిగినా నష్ట పరిహారం పొందే హక్కు ఉంటుందని అన్నారు. మీకు ఏ అవసరం ఉన్నా యేసయ్య అధికారులు విస్తరణ వ్యవసాయ అధికారులు ఫోన్లో అందుబాటులో ఉంటారని సలహాలు సూచనలు ఇవ్వడానికి సిద్ధంగా ఉంటారని అన్నారు. మీకు ఎలాంటి సందేహాలు ఉన్నా సంప్రదించవచ్చని చెప్పారు. వర్షాకాలంలో నారు మాడిలో తీసుకోవలసి మెళుకువల గురించి పంటల యాజమాన్యంపై అవగాహన కల్పించారు. అనంతరం రైతులకు తమ వివరాలను వ్యవసాయ విస్తీర్ణ అధికారులకు అందించి ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓఎస్ వినీత భవాని, మౌనిక రైతులు పాల్గొన్నారు.

## బాలుని కుటుంబానికి బాసట



**సంగారెడ్డి, జూన్ 30 (జనం సాక్షి)**
విద్యుత్ షాక్‌తో మృతి చెందిన బాలుని కుటుంబానికి బాసటగా నిలిచారు. సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని చిన్న చల్మెడ గ్రామానికి చెందిన అమీర్ గత రెండు నెలల క్రితం విద్యుత్ షాక్‌తో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ బాధిత కుటుంబానికి బాసటగా నిలవాలని స్థానిక నాయకులకు సమాచారం ఇవ్వగా కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు సోమవారం బాలుని బాలుని ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రుద్ర కృష్ణ మాట్లాడుతూ చిన్న చెల్మెడ గ్రామానికి చెందిన అమీర్ విద్యుత్ షాక్‌తో మృతి చెందడం జరిగిందన్నారు. బాలుని కుటుంబం ఆర్థిక ఇబ్బందులు గమనించి మంత్రి ఆదేశాల ప్రకారం కుటుంబానికి ఆర్థిక సాయం అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మంత్రి దామోదర్ రాజనర్సింహకు స్థానిక కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో గోపులారం, గొర్రె గట్టు మాజీ ఎంపిటిసి బుర్కల పాండు, నాయకులు సంగమేశ్వర్, పరమేశ్వర్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## గ్రామంలో అందరూ కలిసి ఉంటున్నారా

**శివ్వంపేట జూన్ 30 జనంసాక్షి :** అంటరానితనం, కుల వివక్షత లేకుండా గ్రామంలో ప్రజలందరం కలిసి ఉన్నామని అధికారులకు గ్రామస్తులు తెలియజేశారు. మండల పరిధిలోని నవాబుపేట గ్రామంలో సోమవారం రెవెన్యూ, పోలీసు తదితర శాఖల అధికారులు గ్రామంలో పర్యటించి, ఒక దగ్గర సమావేశమై పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కమలాద్రి, ఎస్ఐ మధుకర్ రెడ్డి లు గ్రామస్తులతో మాట్లాడుతూ అంటరానితనం నిర్మూలనకు మనమందరం కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆ తర్వాత గ్రామస్తులతో ముచ్చటిస్తూ, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఎక్కడైన రెండు గ్లాసుల పద్ధతి, అలాగే దేవాలయాల ప్రవేశం, అంటరానితనం ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. సమాజంలో ప్రజలందరూ ఒకటే అని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కిషన్, నాయకులు విఠల్ రెడ్డి, గ్రామస్తులు ఉన్నారు.



# దేవాలయ అభివృద్ధికి ఎమ్మెల్యే సహాయం

- ఆలయ ప్రాంగణంలో హైమాక్స్ లైట్లు ఏర్పాటు
- ఆలయ లోపలి భాగంలో సీసీ ఏర్పాటుకు కృషి
- కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు



**రేవల్లి, జూన్ 30 (జనంసాక్షి)**
రేవల్లి మండలంలోని తలుపునూరు గ్రామంలో గల శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం చుట్టూ, ముందర సిసి రోడ్డు నిర్మాణం చేపట్టడంతో ఆలయం కిందకు, రోడ్డు పైకి అయింది. ఈ విషయాన్ని తల్పునూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉమ్మడి మండలం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సత్యశీల రెడ్డి ద్వారా వనపర్తి జిల్లా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి తెలియజేశారు. స్పందించిన ఎమ్మెల్యే ఆలయం చుట్టూ ఎత్తుగా పెంచడానికి కావలసిన సిమెంటు, డస్ట్‌తో పాటు కావాల్సిన సామాగ్రిని గ్రామ దేవాలయ అభివృద్ధి కొరకై అందజేశారు. గ్రామ అభివృద్ధికి తోడ్పడిన ఎమ్మెల్యేకి మేఘారెడ్డికి, సత్యశీల రెడ్డికి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎక్కె వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నరసింహ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆలయ అభివృద్ధి కొరకై లక్షల రూపాయలు ఖర్చు చేసి ఆలయం ముందర సంత కోసం, ఉత్సవాల సమయాలలో గ్రామస్తులకు ఇబ్బంది కలగకుండా ఉండడానికి హైమాక్స్ లైట్లు వేయించారు. ఆలయం చుట్టూ సీసీ రోడ్డు నిర్మాణంతో పాటు, రోడ్డు నిర్మాణానికి ఆలయ అభివృద్ధికి సహాయం అందించిన ఎమ్మెల్యే మేఘారెడ్డికి గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలుపుతూ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## రైతు నేస్తం కార్యక్రమాన్ని రైతులు వినియోగించుకోవాలి

**- వ్యవసాయ అధికారి డాకేశ్వర్ గౌడ్**

**వీపనగండ్ల, జూన్ 30 (జనం సాక్షి)**



వీపనగండ్ల, పాన్గల్ మండల గ్రామాలకు చెందిన రైతులు రైతు నేస్తం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వీపనగండ్ల మండల వ్యవసాయ అధికారి డాగేశ్వర్ గౌడ్ అన్నారు. ప్రతి మంగళవారం ఉదయం 10 గంటలకు రైతు నేస్తం కార్యక్రమం ప్రసారం అవుతుందని తెలిపారు. రైతులకి వ్యవసాయ అనుబంధ రంగాలు గురించి శాస్త్రవేత్తలు సూచనలు ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు. పాన్గల్ డివిజన్ సంబంధించి పాన్గల్ మండలంలోని పాన్గల్, మల్లయ్య పల్లి, దొండాయిపల్లి వీపనగండ్ల మండలంలోని వీపనగండ్ల, బొల్లారం, గోపాల్ దీన్నే, చిన్నంబావి మండలంలోని దగడపల్లి, పెద్దమారూరు, బెక్కెం గ్రామాల రైతు వేదికలో కార్యక్రమాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోగలరు అని రైతులను కోరారు.

## భాజపా నూతన రాష్ట్ర అధ్యక్షునికి ఘన సత్కారం

**వనపర్తి బ్యూరో జూన్ 30 జనం సాక్షి**



భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎంపికైన నారప రాజు రామచంద్ర రావును తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఆర్ పురుషోత్తం రెడ్డి, కదిరే మధులు హైదరాబాద్ భాజపా పార్టీ కార్యాలయంలో మిత్ర బృందంతో కలిసి, శాలువాలతో సత్కరించి పుష్పగుచ్చం అందజేశారు.

## టీయూడబ్ల్యూజే (ఐజేయు) పట్టణ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**- అధ్యక్షులుగా మల్లేష్, ప్రధాన కార్యదర్శిగా శ్రీశైలం**

**నాగర్ కర్నూల్ ఆర్సీ, జూన్ 30 (జనంసాక్షి) :**





తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (ఐజేయు) నాగర్ కర్నూల్ టౌన్ కమిటీని రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్లో నిర్వహించిన విస్తృతస్థాయి సమావేశం అనంతరం పట్టణ అధ్యక్షులుగా మల్లేష్ బొడ్డుపల్లి, కార్యదర్శిగా శ్రీశైలంను ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులను రాష్ట్ర కార్యదర్శి మధుగౌడ్ అభినందించారు. యూనియన్ బలోపేతానికి కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి. తాలూకా అధ్యక్షుడు సందు యాదగిరి, కార్యదర్శి సాయిలు సాగర్ ఉపాధ్యక్షుడు రాంప్రకాష్, కార్యనిర్వహక కార్యదర్శి మహ్మద్ దర్వేష్ సీనియర్ పాత్రికేయులు పి.విజయ్ గౌడ్, వెంకటస్వామి, కొండకింది మాధవరెడ్డి, కంది కొండ మోహన్ తాలూకా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నిర్మాణపు పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ పుష్పలత

**జడ్చర్ల, జూన్ 30 (జనం సాక్షి):**



మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు సంజీవయ్య కాలనీ తపాలా శాఖ కార్యాలయం వెనక భాగంలో డ్రైనేజీ మురుగు కాలువలపై మున్సిపల్ జనరల్ ఫండ్ నిధుల నుండి రూ. 2 లక్షల వ్యయంతో చేపడుతున్న స్లాబుల నిర్మాణ పనులను సోమవారం మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్లాబుల నిర్మాణం పనులను నాణ్యతగా చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు కోనేటి నరసింహులు, శేఖర్, కాంట్రాక్టర్ జావిద్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణలో నష్టపోయిన కుటుంబాలను ఆదుకోవాలి

**మద్దూరు జూన్ 30 (జనం సాక్షి)**
నూతనంగా ఏర్పాటు అయిన మద్దూరు మున్సిపాలిటీ కేంద్రంలో రోడ్డు విస్తరణ పనులకు ప్రభుత్వం నిధులు విడుదల చేసిన విషయం తెలిసిందే, మద్దూరు మున్సిపాలిటీ పరిధిలోని రేనివట్ల లో రోడ్డుకు ఇరువైపులా ఉన్న నివాసితులు ఇండ్లు కొంత భాగంగా కోల్పోయిన సందర్భంగా నష్టపోయిన కుటుంబ సభ్యులను సోమవారం కొడంగల్ బిజెపి పార్టీ ఇంచార్జీ బంటు రమేష్ పరామర్శించారు. అనంతరం మద్దూరు పట్టణ కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేనివట్లలో రోడ్డు విస్తరణ పనులలో నష్టపోయిన కుటుంబాలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. రోడ్డు విస్తరణ పనుల్లో ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఇండ్లు తొలగించడం న్యాయం కాదన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కె.శంకర్, ఉపాధ్యక్షుడు డి. కె భారత్, కోశాధికారి రాఘవేందర్, వెంకటయ్య, శ్రీనివాస్, బాలకృష్ణ, నరేష్, ఆనంద్ పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది

**- ఎంఈఓసురేష్**



**మల్దకల్ జూన్ 30 (జనంసాక్షి) :** మండల కేంద్రములోని సోమవారం మండల ప్రాథమిక పాఠశాలలో ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు శివన్న ఉద్యోగ పదవి విరమణ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి జి సురేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనది అని తెలిపారు. ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పదని, పదవీ విరమణ తరువాత ఆయురారోగ్యాలతో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోగుళాంబ గద్వాల జిల్లా ఏసిజి ఈ శ్రీనివాసు లు, పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు రిజ్వాన,ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు జరీనా, లక్ష్మి,బజారన్న,మునెప్ప, ఈశ్వరీబాయి తదితరులు పాల్గొన్నారు.

## కోమటికుంట గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ

**లింగాల జూన్ 30 (జనం సాక్షి)**



నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండలం పరిధి కోమటికుంట గ్రామపంచాయతీకి నిరుపేద కుటుంబాలకు 23 ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయి. ఇందులో 14 ఇల్లు స్థలాలకు భూమి పూజ చేశారు . ఒక్క ఇల్లుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు మంజూరు చేస్తుంది ఐదు లక్షల రూపాయలు నాలుగు విడతలుగా మంజూరు చేస్తారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన మాట కట్టుబడి ఉంటుందని గ్రామంలో నిరుపేదలకు ప్రతి ఒక్కరికి విడతలవారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి కేతావత్ సురేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట్ గౌడ్, సుదర్శన్, తిరుపతయ్య, శ్రీరాములు, రమేష్, నరేష్, రాముడు, దేవేందర్ గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి బ్యూరో జూన్ 30 జనంసాక్షి :** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్యతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణి, మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణికి మొత్తం 87 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజల ఫిర్యాదులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని అధికారులను సూచించారు. కార్యక్రమంలోఅన్ని శాఖల జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి : కలెక్టర్



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదు లకు ప్రాధాన్యతనిస్తూ వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 46 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదా రులు తమ సమస్యలను కలెక్టర్‌కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ ట్రైని కలెక్టర్ ప్రణయ్ కుమార్ అధికారులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి



- జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**జిల్లాలోని ప్రజా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని, ఫిర్యాదులను ఎట్టి పరిస్థితుల్లో పెండింగ్లో ఉంచరాదని, ప్రజలకు తక్షణమే న్యాయం అందించి పోలీస్ వ్యవస్థపై నమ్మకం భరోసా కలిగేలా విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా ఎస్పీ ప్రధాన కార్యాలయంలో ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 9 మంది ఫిర్యాదులను ఎస్పీ యోగేష్ గౌతమ్ పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారు లతో ప్రత్యక్షంగా ఫోన్లో మాట్లాడి వెంటనే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని తగిన సలహాలు సూచనలు ఇచ్చారు. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు అందిన వెంటనే ఎఫైర్ నమోదు చేయాలని తదుపరి కేసు విచారించి పరిష్కరించాలని తెలిపారు. భూ తగదాలకు సంబంధించి న ఫిర్యాదులను సంబంధిత రెవెన్యూ అధికారులతో కలిసి సమన్వయంతో పరిష్కరిం చాలని సూచించారు.పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే తప్ప కుండా రసీదు, ఎఫ్ ఐ ఆర్ కాఫీ ఇవ్వాలని పోలీసు అధికారులకు తెలిపారు. జిల్లా పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తుందని పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా భద్రత కల్పించాలని తెలిపారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ తెలిపారు.

## ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

జిల్లా ఎస్పీరావుల గిరిధర్

సమస్యలు విన్న వెంటనే ఫోన్ ద్వారా అధికారులకు ఆదేశాలు జారి

సోమవారం ప్రజావాణిలో 14 ఫిర్యాదుల స్వీకరణ



**వనపర్తి క్రైమ్ జూన్ 30 జనంసాక్షి**
ఫిర్యాదులపై పోలీసు అధికారులు, సిబ్బంది తక్షణమే స్పందించాలని అధికారులను జిల్లా ఎస్పీరావుల గిరిధర్ ఆదేశించారు. వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయములో నిర్వహించే ప్రజావాణిలో భాగంగా జిల్లాలో సోమవారం వివిధ ప్రాంతాల నుండి 14 మంది పిర్యాదుదారులు వివిధ సమస్యలపై నేరుగా జిల్లా ఎస్పీకి ఫిర్యాదులు అందించారు. ఫిర్యాదు చేసిన ప్రతి ఫిర్యాదుపై వనపర్తి ఎస్పీ స్పందించి స్వయంగా ఫిర్యాదును పరిశీలించి సంబంధిత పోలీస్టేషన్ అధికారులకు తక్షణమే సదరు ఫిర్యాదులపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశాలు జారీ చేశారు. దీనితో ఫిర్యాదుదారులకు న్యాయం జరుగుతుందనే బరోసాను కలిగించే విధంగా జిల్లా ఎస్పీ చర్యలు తీసుకోవడంపై వచ్చిన ఫిర్యాదుదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ ప్రజావాణిలో మొత్తం 14 ఫిర్యాదుల్లో 8,భూతగాదాల ఫిర్యాదులు 4,కుటుంబ తగదాల ఫిర్యాదులు 2, పరస్పర గొడవల కు సంబంధించిన ఫిర్యాదులు వున్నాయి.

# భార్యను వేధింపుల కేసులో నిందితులకు జైలు శిక్ష

**గద్వాల నడిగడ్డ, జూన్ 30 (జనం సాక్షి)**



భార్యను వేధింపులకు గురి చేసి, ఆమె కూతురితో సహా కిరోసిన్ పోసుకొని ఆత్మహత్య చేసుకునేందుకు కారణం అయిన కేసులో భర్తకు,అత్తమామలకు 3 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష ఒక్కక్కరికి 500/- రూపాయల జరిమానా,భార్యను మానసికంగా వేదించి భార్య తన కూతురుతో సహా కిరోసిన్ పోసుకొని ఆత్మహత్య చేసుకునేలా తల్లి దండ్రులతో కలిసి కారణం అయినా కేసులో భర్తకు, అత్త మామలకు జైలు శిక్ష విధిస్తూ గౌరవ ఆలంపూర్ కోర్టు మేజిస్ట్రేట్ 2023 సంవత్సరం మార్చి నెలలో తీర్పు ఇవ్వగా ఈ తీర్పును సవాలు చేస్తూ నిందితులు పై కోర్టు కు వెళ్లగా ఆట్టి శిక్షను సమర్థిస్తూ సోమవారం గౌరవ ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ కోర్టు జడ్జి ప్రేమలత నిందితులకు 3 సంవత్సరాల జైలు శిక్ష, ఒక్కొక్కరికి 500/- రూపాయల జరిమానా విధిస్తూ తీర్పును వెల్లడించారు. 2015 అక్టోబర్ 17న అల్లంపూర్‌కు చెందిన మృతురాలు తల్లి సావిత్రమ్మ ఆలంపూర్ పోలీస్ స్టేషన్‌కు వచ్చి తమ కూతురు అయిన శైలజ (28)ను గుందిమల్ల గ్రామానికి చెందిన ఈశ్వరయ్యకు రెండు సంవత్సరాల క్రితం వివాహం జరిపించగా వారికి ఒక సంవత్సరం క్రితం పాప మాధురి జన్మించారని కొంతకాలం వరకు బాగానే ఉన్నారని కానీ గత కొన్ని రోజులుగా తమ కూతురిని భర్త ఈశ్వరయ్య, అత్తమామలు మునెమ్మ, కృష్ణయ్యలు మానసికంగా వేదించసాగరని వారి వేదింపులు తట్టుకోలేక తమ కూతురూ శైలజ, తన మనుమరాలుతో సహా కిరోసిన్ పోసుకొని ఆత్మహత్య చేసుకున్నారని పిర్యాదు ఇవ్వగా వారి పిర్యాదు మేరకు ఆలంపూర్ పోలీస్ లు కేసు నమోదు చేసుకొని అనంతరము విచారణ చేపట్టిన అప్పటి ఆలంపూర్ సిఐ నిందితుడు ఈశ్వరయ్య తన భార్యను మానసికంగా వెదించి తన తల్లి దండ్రులతో కలిసి వేధించడం ద్వారా భార్య శైలజ (28) కూతురు మాధురి (1) కిరోసిన్ పోసుకొని ఆత్మహత్య చేసుకునేలా కారణం అయ్యారని విచారణలో నేరం రుజువు కావడంతో నేరస్తులను అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు పంపించడం జరిగింది. తదుపరి పరిశోధన పూర్తి చేసి ఆలంపూర్ కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చెయ్యగా అప్పటి మేజిస్ట్రేట్ గారు నిందితులు కుందిమల్ల గ్రామానికి చెందిన ఏ 1 ఈశ్వరయ్య (30), ఏ 2 పెద్దయ్య(65), ఏ 3 మునెమ్మ లకు జైలు కఠిన కారాగార జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇవ్వగా ఇట్టి తీర్పును సవాలు చేస్తూ నిందితులు పై కోర్టు అయిన ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ కోర్టు లో అప్పీల్ చేసుకోగా క్రింది కోర్టు తీర్పును సమర్థిస్తూ గౌరవ ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ కోర్టు జడ్జి ప్రేమలత నిందితులకు ఏ 1, ఏ 3 లకు(ఏ 2 మృతి చెందారు ) 3 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష ఒక్కక్కరికి 500/- జరిమానా విధిస్తూ తీర్పును వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తప్పు చేసిన నిందితులు ఎంతటి వారైన తప్పించుకోలేరు అనీ, వారికి న్యాయ స్థానాలలో తప్పకుండా శిక్ష పడుతుందని తెలియజేస్తూ నిందితులకు పై కోర్టు లో శిక్ష పడేందుకు కృషి చేసిన డి.ఎస్పి మొగిలయ్య,ఆలంపూర్ సీఐ రవి బాబు ,అప్పటి ఆలంపూర్ ఎస్సై పర్వతాలు, ప్రస్తుత ఎస్సై వెంకట స్వామి లను, పబ్లిక్ ప్రాసిక్యూటర్ వినోద చారి కోర్టు లైజనింగ్ ఎస్సై జిక్కి బాబు,ఏ.ఎస్సై ప్రసాద్, కోర్టు అధికారి మా బాషాలను జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు అభినందించారు.

# మీడియాపై దాడులను అరికట్టాలి

- కలెక్టర్‌కు టీయూడబ్ల్యూజే (హెచ్ 143), తెంజు ఆధ్వర్యంలో వినతి

**నాగర్ కర్నూల్ ఆర్సీ, జూన్ 30(జనంసాక్షి):**
రాష్ట్రంలో మీడియాపై జరుగుతున్న దాడులను అరికట్టాలని సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ కు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (H143), తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందించారు. మహా న్యూస్ ఛానల్ కార్యాలయంపై బీఆర్ఎస్ పార్టీకి చెందిన కొందరు దుండగులు దాడి చేయడాన్నీ వారు తీవ్రంగా ఖండించారు. మీడియా కార్యాలయంపై దాడులు చేసి ధ్వంసం చేయడమే కాకుండా ఉద్యోగులు సిబ్బందిపై చేయి చేసుకోవడం పట్ల వారు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. మీడియాపై దాడికి పాల్పడిన దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరారు. అదేవిధంగా రాష్ట్రంలో మీడియాపై దాడులను అరికట్టే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తమకు ఎలాంటి ఇబ్బందులు కలిగితే చట్టం ప్రకారం వెళ్లాలి తప్ప దాడులకు పూను కోవడం తగదని ఆయా సంఘాల నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ స్టు (హెచ్143) రాష్ట్ర సహాయ కార్యదర్శి అబ్దుల్లా ఖాన్, జాతీయ నాయకులు జెమిని సురేష్, హౌదేకార్ ఉమా శంకర్, రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ గౌడ్, జిల్లా కార్యదర్శి రాజేష్ గౌడ్, తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు సంఘం జిల్లా అధ్యక్షుడు ఖానాపురం ప్రదీప్, ఫోటో జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కపిలవాయి రాజు, సీనియర్ జర్నలిస్టులు అహ్మదుల్లా ఖాన్, నాగశేశి, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, ఫోటో, వీడియో జర్నలిస్టులు పుల్జాల సత్యం, బాలస్వామి, విజయేంద్ర రెడ్డి, శేఖర్, సాజిద్, జంగిటి రాజేష్, సాదిక్, వాజిద్ , సునిగిరిసురేష్, రమేష్, వెంకటేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# జాతీయస్థాయి శిక్షణకు సఫియా సుల్తానా

– రేజింతల్ ఉపాధ్యాయురాలికి దక్కిన అరుదైన గౌరవం



**న్యాల్ కల్, జూన్ 30 (జనం సాక్షి) :** జులై 1 నుండి 19 వరకు న్యూ ఢిల్లీలో జరుగునున్న ఎన్‌ఈపీ శిక్షణా శిబిరానికి ఉపాధ్యాయురాలు సఫియా సుల్తానా ఎంపికయ్యారు. సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ మండలం, రేజింతల్ ప్రాథమిక పాఠశాలకు చెందిన ఉపాధ్యాయురాలు సఫియా సుల్తానా ఎంపికయ్యారని మండల విద్యాధికారి మారుతి రాథోడ్ సోమవారం ఓ ప్రకటనలు తెలిపారు. జిల్లా, రాష్ట్రస్థాయిలో ప్రతిభను కనబరిచి, జిల్లా, రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో ప్రశంసలు అందుకున్నారు. ఎన్ఈపీ 2020 శిక్షణకు జాతీయ స్థాయికి ఎంపిక కావడం పట్ల మండల విద్యాధికారి, మండలంలోని ఉపాధ్యాయ బృందం, ప్రజానికం, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, యువకులు సంతోషం వ్యక్తం చేశారు. గత ఐదు సంవత్సరాలుగా రేజింతల్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల అభ్యున్నతి, పాఠశాల అభివృద్ధికి తనదైన శైలి, వినూత్న రీతిలో బోధించడం పట్ల ఎంపిక చేశారు. సులభమైన పద్ధతిలో గణిత బోధన, సామర్థ్యాల బోధన, ఎస్ ఎల్ ఎస్, బ్యాగ్ డే, టీ ఎల్ ఎం, జాతీయ సైన్స్ దినోత్సవం, తదితర అంశాలపై ఐదు సంవత్సరాలుగా తనదైనా శైలిలో బోధన అందిస్తూ ప్రత్యేకంగా నిలవడంతో జిల్లా ఉన్నతాధికారుల నుంచి ప్రశంసలను అందుకుంది. ఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి శిక్షణ శిబిరానికి సఫియా సుల్తానా ఎంపిక కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ మేరకు జూలై 1న జరిగే శిక్షణ శిబిరానికి హాజరుకానున్నారు.



## ఎమ్మెల్యే పల్లాకు బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

**చేర్యాల జూన్ 30 (జనంసాక్షి):** ఇటీవల ప్రమాదానికి గురై, శస్త్ర చికిత్స అనంతరం హైదరాబాద్‌లోని వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డిని సోమవారం చేర్యాల మండల పార్టీ అధ్యక్షుడు అనంతుల మల్లేశం, గుర్జకుంట గ్రామ శాఖ అధ్యక్షుడు బొమ్మగోని బాలరాజు, దానంపల్లి అధ్యక్షుడు రాచకొండ కనకయ్య, పెద్ద రాజుపేట అధ్యక్షుడు రామ్, ఎర్రోళ్ల యాదగిరి, నంగి రామకృష్ణ, బొప్పనపల్లి అయ్యాలంలు వెళ్లి ఎమ్మెల్యే ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**బెజ్జంకి,జూన్ 30 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని పోతారం(రెడ్డికుంటపల్లి) గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మానాల రవి మాతృమూర్తి ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను మాజీ మానకొండూరు నియోజకవర్గ శాసనసభ్యులు డా. రసమయి బాలకిషన్ పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు లింగాల లక్ష్మణ్,గాగిల్లాపూర్ మాజీ ఎంపీటీసీ కోమిరే మల్లేశం,కర్రావుల మల్లేశం,జెట్టి అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి చేయూత



**నంగునూర్, జూన్ 30 (జనం సాక్షి) :** సిద్దిపేట జిల్లా కొండపాక మండలం మర్పడగ గ్రామానికి చెందిన పంబోజు లహరిక అనారోగ్య సమస్యతో బాధపడుతూ 21వ తారీకు రోజున మరణించారు. వారిది నిరుపేద కుటుంబం కావున నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన రంగధాం భాను మిత్రులందరి సహకారంతో 50 కిలోల బియ్యం, వాటర్ గ్లాసులు, పేపర్ ప్లేట్స్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి సహకారం అందించారన్నారు. ఈ కార్యక్రమంలో రంగధాం భాను ప్రవీణ్ సందీప్ భాను శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక శ్రద్ధ అప్పగింత

**పాపన్నపేట, జూన్ 30 (జనంసాక్షి):** ఇటీవల అపహరణకు గురైన 12 చరవాణిలు రికవరీ చేసి బాధితులకు పాపన్న పేట ఠాణాలో సోమవారం అందజేసినట్లు ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. వివిధ సందర్భాల్లో చరవాణి చోరీకి గురైతే ప్రజలు స్థానిక ఠాణాలో సంప్రదించ చాలన్నారు. ఇప్పటి వరకు 283 రికవరీ చేసి సంబంధిత వ్యక్తులకు అందజేసినట్లు ఎస్ఐ వెల్లడించారు. కాగా పాపన్నపేట ఎస్ఐ ప్రత్యేక దృష్టి సారించి చరవాణిలు పెద్ద ఎత్తున రికవరీ చేయడం పట్ల బాధితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## నిరుద్యోగ యువతకు శుభవార్త

- ఉచితంగా డేటా ఇంజనీర్ కోర్సు
- "శ్రీ సత్యసాయి స్కిల్ డెవలప్‌మెంట్"లో భాగంగా డేటా ఇంజనీర్ కోర్సు ప్రకటన



**కరీంనగర్/ వరంగల్/ మహబూబ్ నగర్, జూన్ 30 (జనంసాక్షి)** శ్రీ సత్యసాయి సేవా సంస్థ, నిరుద్యోగ యువత కోసం శ్రీ సత్యసాయి స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో భాగంగా ఉచిత డేటా ఇంజనీర్ కోర్సును అందిస్తోంది. ఈ కోర్సుకు 2022-2025 మధ్య బీఎస్సీ, ఎమ్మెస్సీ, బీటెక్, ఎంటెక్ లేదా ఎంసీఏ పూర్తిచేసిన పట్టభద్రులు అర్హులు. ఆసక్తి ఉన్నవారు www.sethu.aiలో నమోదు చేసుకోవచ్చు లేదా 9052372023కు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చు. ఎంపికైన అభ్యర్థులకు బేసిక్, అడ్వాన్స్‌డ్ పైథాన్, ఎస్ క్యూఎల్, బీఐ టూల్స్‌తో పాటు సాఫ్ట్ స్కిల్స్‌లో 90 రోజుల పాటు శిక్షణ ఇస్తారు. తరగతులు హైదరాబాద్‌లోని సత్యసాయి స్కిల్ సెంటర్‌లో ఆఫ్‌లైన్‌లో జరుగుతాయి. కోర్సు పూర్తయిన తర్వాత ప్లేస్‌మెంట్ సహాయం కూడా అందిస్తారు.

## విద్యార్థుల వికాసానికి కృషి చేస్తే గుర్తింపు




- మండల విద్యాధికారి తగిరెడ్డి దేశి రెడ్డి

**నంగునూరు, జూన్ 30 (జనం సాక్షి) :** విద్యార్థుల వికాసానికి కృషిచేసే ఉపాధ్యాయులకు ఎల్లవేళలా గుర్తింపు ఉంటుందని సిద్దిపేట జిల్లా నంగునూరు మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి అన్నారు. నర్మెట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు ఆడెపు అశోక్ కుమార్ ఉద్యోగ విరమణ వీడ్కోలు సమావేశం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో అంకుశాపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగార్జున రెడ్డి చల్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస రావు, పెద్దగుండవెల్లి ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపా ధ్యాయురాలు నరసవ్వ, మాజీ ప్రధానోపాధ్యాయులు ప్రకాశం, వి.రత్నాకర్ రెడ్డి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అశోక్ బంధుమిత్రులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో మండల విద్యాధికారి, నర్మెట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తగరెడ్డి దేశిరెడ్డి మాట్లాడుతూ అతి కొద్ది కాలంలోనే తన విద్యాబోధన, ఉన్నత వ్యక్తిత్వంతో విద్యార్థుల అభి మానాన్ని, ఉపాధ్యాయుల ఆప్యాయతను పొందారని చెప్పారు. చక్కటి బోధనతో విద్యాబుద్ధులు అందించి చివరి పని దినం వరకు ఉత్సాహంతో పనిచేసి విద్యార్థులను తీర్చిదిద్దిన అశోక్ సేవలు మరువలేని వన్నారు. ఉద్యోగ విరమణ చేస్తున్న అశోక్ లేని లోటు అటు విద్యార్థులకు ఇటు ఉపాధ్యాయులకు తీర్చలేనిదన్నారు. వివిధ పాఠశాలల నుంచి వచ్చిన పూర్వ ప్రధానోపాధ్యాయులు, సహచర ఉపాధ్యా యులు మాట్లాడుతూ ఆ అశోక్ సేవలను కొనియా డారు. అశోక్ భావి జీవితంలో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా నర్మెట పాఠశాల ఉపాధ్యాయ బృందం అశోక్‌ను ఘనంగా సత్కరించి వీడ్కోలు అందించారు.

## రైతు భరోసాపై రైతులు ఆందోళన వద్దు

- బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి



**ఉర్కొండ, జూన్ 30 (జనం సాక్షి)** రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఖాతాలో వేసే రైతు భరోసాపై ఆందోళన చేయాల్సిన అవసరం లేదని బీజేపీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి ఓ ప్రకటనలో తెలియజేశారు. ఉర్కొండ మండలంలోని రైతు భరోసా రాని అన్ని గ్రామాల రైతులకు సహాయం అందించడానికి మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో మండల నాయకుల ఆధ్వర్యంలో సేవలు అందించడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని రైతులు ఎలాంటి ఆందోళన చేయాల్సిన అవసరం లేదని, అర్హులైన రైతులందరికీ న్యాయం జరిగే విధంగా బిజెపి పార్టీ ఆధ్వర్యంలో కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

## సంఘానికి వ్యతిరేకంగా పనిచేసిన మదన్ గోపాల్ తొలగింపు

పిఆర్టియు జిల్లా అధ్యక్షులు ఎ.మాణయ్య

**సంగారెడ్డి, జూన్ 30 (జనం సాక్షి)** ఈ మధ్య జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిఆర్టియు సంఘానికి వ్యతిరేకంగా పనిచేసిన మాజీ ప్రధాన కార్యదర్శి టి. మదన్ గోపాల్‌ను సంఘం నుండి తొలగింస్తున్నట్లు పిఆర్టియు జిల్లా అధ్యక్షులు ఎ.మాణయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల ప్రభు సోమ వారం ఒక ప్రకటనలో తెలిపారు. మెదక్–ఆదిలాబాద్ – నిజామాబాద్–కరీంనగర్ ఉపాధ్యాయ శాసనమండలి నియోజక వర్గనకు జరిగిన ఎన్నికల సందర్భంగా జరిగిన ప్రచారంలో సంఘం ద్వారా ప్రతిపాదించిన అధికారిక అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి విజయానికి కృషి చేయకుండా సంఘ నియమావళి కి వ్యతిరేకంగా పనిచేసినవారిని గుర్తించుట కోసం పిఆర్టియు రాష్ట్ర సంఘం 8 మంది సభ్యులతో క్రమశిక్షణ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. శాసనమండలి సభ్యులు పింగిలి శ్రీపాల్ రెడ్డి అధ్యక్షతన క్రమశిక్షణ కమిటీ సభ్యులు, రాష్ట్ర సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుండు లక్ష్మణ్, పులగం దామోదర్ రెడ్డిల కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా సంగారెడ్డి జిల్లాలో సంఘ అధికారిక అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి విజయానికి కృషి చేయకుండా ఇతర అభ్యర్థికి సహకారం అందించి సంఘ నియమావళికి వ్యతిరేకంగా పనిచేసినట్లు ఇచ్చిన నివేదిక ఆధారంగా పిఆర్టియు సంఘ నియమావళి 20 (ఐ) ప్రకారం గతంలో పిఆర్టియు సంగారెడ్డి జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన టి. మదన్ గోపాల్‌ను సంఘ ప్రాథమిక సభ్యత్వం నుండి తొలగిస్తూ రాష్ట్ర సంఘం ఆదేశములు ఇవ్వడం జరిగిందని తెలిపారు.

# శేష జీవితాన్ని కుటుంబ సంతోషంగా గడపాలి



– జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
పదవి విరమణ పొందిన ఉద్యోగులు శేష జీవి తాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపా లని జిల్లా ఎస్పి యోగేష్ గౌతం అన్నారు. విధి నిర్వహణలో అందరి మన్ననలు అందుకొని పదవీ విరమణ పొందుతున్న ఎస్.ఐ కే.బాల బ్రహ్మం ను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో పదవి విరమణ పొందిన కోస్గి ఎస్సై -2 బాల బ్రహ్మంని కుటుంబ సభ్యులను ఘనంగా సత్కరించారు. 1985 బ్యాచ్‌కి చెందిన ఎస్సై బాల బ్రహ్మం పోలీస్ శాఖలో కానిస్టేబుల్ నుండి వివిధ హోదాల్లో 10 పోలీస్ స్టేషన్లలో 40 సంవత్సరాల సర్వీస్ పూర్తిచేసుకుని పదవి విరమణ పొందుతున్నందున ఎస్సైని కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించి శుభా కాంక్షలు తెలిపారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు. పోలీస్ శాఖలో ఫిట్నెస్ ముఖ్యమని 40 ఏళ్ల సర్వీస్ పూర్తి చేసి ఇంకా పూర్తిగా ఫిట్ గా ఉన్నందున ఎస్సైని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కోస్గి సీఐ సైదులు,ఆర్ ఎస్సై శివశంకర్, కుటుంబ సభ్యులు భార్య శ్యామలమ్మ, పిల్లలు మమత, నరేందర్, నందకిషోర్ ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

**విశ్రాంత జీవితం ఆనందంగా గడపాలి**

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

**వనపర్తి బ్యూరో జూన్30 జనంసాక్షి**
పదవి విరమణ అనంతరం విశ్రాంతి జీవితం ప్రశాంతంగా కుటుంబ సభ్యులతో గడపాలని, జిల్లా ఎస్పీరావుల గిరిధర్ అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ జిల్లా పోలీసు కార్యాలయంలో కానిస్టేబుల్ నుండి ఎస్సై వరకు 37 సంవత్సరాల పాటు విధులు నిర్వర్తించి పదవి విరమణ పొందుతున్న ఎస్సై, ఎం, వెంకటేష్ గౌడ్ దంపతులను



పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి వారి సేవలను అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పదవీ విరమణ సమయంలో ప్రతి ఉద్యోగికి సంతోషం, బాధ రెండూ ఉంటాయన్నారు.
పదవీ విరమణ తర్వాత ఒక కొత్త జీవితం మొదలవుతుందని, ప్రతి ఒక్కరూ ఎదో ఒక వ్యాపకం పెట్టుకోవడం ద్వారా నచ్చిన రంగంలో ముందుకు సాగాలని సూచించారు. పదవీ విరమణ తర్వాత ఖాళీగా ఉంటే నిరుత్సాహం ఏర్పడుతుందని అలా కాకుండా సంతోషంగా కుటుంబంతో గడపాలని చెప్పారు. పదవీ విరమణ తర్వాత వచ్చే మొత్తాలను ప్రయోగాలు చేయకుండా ప్రణాళికాయుతంగా వినియోగించుకోవాల న్నారు. ప్రతి ఒక్కరికీ ఉద్యోగ విరమణ తప్పదని అయితే అదే సమయంలో ఉద్యోగం చేస్తూనే తమ కుటుంబాలను సంతోషంగా ఉండేలా చేసుకున్న పోలీసు అధికారులు ఉద్యోగ విరమణ తర్వాత మరింత చురుకుగా జీవన విధానాన్ని మలచుకోవాలన్నారు. ఏ రంగంలోనైనా కష్టపడి పని చేసినప్పుడే అందుకు తగిన గుర్తింపుతో పాటు ఉన్నత స్థానాలకు చేరుకోగలమన్నారు. పోలీస్ ఉద్యోగం ద్వారా ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం గర్వకారణమన్నారు. న్యాయం కోసం ఎదురు చూసే బాధితులకు అండగా నిలిచే అవకాశం పోలీసు ఉద్యోగం ద్వారా లభిస్తుందని, పోలీస్ ఉద్యోగం ఎంతో ఉన్నతమైనదని చెప్పారు. పదవీ విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి వారికి చెందాల్సిన జీపీఫ్ , ఇన్స్యూరెన్స్, భద్రత సాంక్షన్ బిల్స్ అందజేశారు.రావాల్సిన బెనిఫిట్స్‌ను త్వరగా అందేలా చూడాలని సెక్షన్ అధికారులను ఆదేశించారు. ఈ పదవీ విరమణ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి ఇన్చార్జి అదనపు ఎస్పీ, ఉమామహేశ్వరరావు, రిజర్ ఇన్స్పెక్టర్, అప్పల నాయుడు, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై, రామేశ్వర్ రెడ్డి, జిల్లా పోలీస్ కార్యాలయం సిబ్బంది, సిబ్బంది తదితరులు ఉన్నారు.

**ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ సహజం**

**- మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి**




**జడ్చర్ల, జూన్ 30 (జనం సాక్షి):**
ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ సహజమని జడ్చర్ల మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి అన్నారు. మున్సిపాలిటీ కార్యాలయంలో సోమవారం పదవి విరమణ చేసిన బిల్ కలెక్టర్ శాగ ఆంజనేయులు, ఆఫీస్ సబార్డినేట్ తిరుపతమ్మ లకు కార్యాలయ సిబ్బంది ఆధ్వర్యంలో ఆత్మీయ అభినందన వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు దంపతులకు, తిరుపతమ్మకు పూల మాలలు, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ పొందేది ఉద్యోగానికి మాత్రమేనని సేవకు కాదన్నారు. వారు అందించిన సేవలు అభినందనీయమని, వారి శేష జీవితం సంతోషంగా సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ సారిక, కౌన్సిలర్లు కుమ్మరి రాజు, చైతన్య చౌహన్, బుక్క మహేష్, మాజీ డిపిఓ లు, మాజీ ఈవోలు, నాయకులు రామ్మోహన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**వయోజన విద్య ఉప సంచాలకులు టి. రామేశ్వర్ పదవీ విరమణ**

**సంగారెడ్డి, జూన్ 30 (జనం సాక్షి) :**
గత 42 సంవత్సరాల 8 నెలల వయోజన విద్య శాఖలో పర్యవేక్షకులుగా సహయ ప్రాజెక్టు అధికారిగా, సెప్టెంబర్ 2017 నుండి ఇప్పటి వరకు ఉమ్మడి మెదక్ జిల్లా ఉప



సంచాలకులు వయోజన విద్య విధులు నిర్వహించి సోమవారం పదవి విరమణ పోందారు. తెలంగాణ రాష్ట్ర వయోజన విద్య సంచాలకులు డా. జి. ఉషారాణి, టీ. రామేశ్వరి డిడిఏఈ ఉమ్మడి మెదక్ జిల్లా పదవి విరమణ హాజరయ్యారు. ఉషారాణి మాట్లాడుతూ టి. రమేశ్వర్ పదవి వరమణ ఉమ్మడి జిల్లాకు లోటు అన్ని అన్నారు. జిల్లాలో రమేశ్వర్ ఎన లేని సేవలు అందిచ్చారని తెలిపారు.

**పదవి విమరణపొందిన ఎంపీడీవో దేవన్న**



**మహమ్మదాబాద్ /గండిడ్ జూన్ 30(జనంసాక్షి) :**
గండీడ్ మండలంలో ఓ ప్రభుత్వ ఉద్యోగి పదవి వివరణ పొందారు. గండిడ్ మండల కేంద్రంలో కొంతకాలం నుంచి ఎంపీడీవోగా పని చేస్తున్న దేవన్న సోమవారం పదవి విమరణ పొందారు. దేవన్నకు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బంది, మండల పరిషత్ సిబ్బంది ఆధ్వర్యంలో ఆత్మీయ అభినందన వేడుకలు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీవో దంపతులకు పూలమాలతో తరస్కరించారు. ఎంపీడీవో దేవన్న మా ట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విమారణ పొందేది ఉద్యోగానికి మాత్రమే సేవకు కాదన్నారు. సోమవారం తన ఉద్యోగానికి పదవి విమరణ పొందారు. జీవితాంతం పేదప్రజలకు సేవలందించాలన్నారు. వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బందిలు ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు జన్మదిన వేడుకలు




**అచ్చంపేట జూన్ 30 జనం సాక్షి :**
బీఆర్ఎస్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు పుట్టినరోజు వేడుకలు పార్టీ సీనియర్ నాయకులు స్థానిక యువ నాయకుడు మదనాగుల మహేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఈరోజు జీనుకుంట కనకాల మైసమ్మ అమ్మవారి ఆలయం, శ్రీ ఉమామహేశ్వరం దేవాలయాలలో ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించడం జరిగింది. అదే విధంగా రంగాపూర్ దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం జీనుకుంట శ్రీ కనకాల మైసమ్మ అమ్మ వారి ఆలయ ప్రాంగణంలో కేక్ కటింగ్ చేసి వేడుకలు నిర్వహించారు

**చారకొండలో ఘనంగా మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ జన్మదిన వేడుకలు**

**చారకొండ, జూన్ 30 (జనం సాక్షి)**
మండల కేంద్రంలోని సోమవారం బిఆర్ఎస్ నాయకులు బిఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు చింతపల్లి చండీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా రుణమాఫీ కొందరికి ఇచ్చి ఇంకా చాలా మంది రైతులకు ఇవ్వకపోవడం శోచనీయమని వారన్నారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మార్కెట్ డైరెక్టర్ గుండె యాదగిరి, మాజీ సర్పంచ్ సవారి జంగయ్య, సింగిల్ విండో డైరెక్టర్ బొమ్మరమౌని రమేష్, శిరసనగండ్ల మాజీ ఉపసర్పంచ్ పసుల శీను, మాజీ ఎంపీటీసీ ముదిగొండ ఈదం, సవారి శీను, గుండె వెంకటయ్య, సలీం, మహేష్, బొడ్డు శ్రీశైలం, చింతపల్లి రమేష్, ఆరేళ్ల సత్యం, గుండె గణేష్, నేనావత్ రాజు, చింతపల్లి మధు, అనిశెట్టి మహేష్, గ్యార శివ తదితరులు ఉన్నారు.

